తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
29 ఆగస్టు 2026
పేజీలు : 8
Follow :

# సీఎంఆర్ బియ్యం బకాయిలపై కఠిన చర్యలు: కలెక్టర్ కోయ శ్రీహర్ష

- ❍ పవన సుత రైస్ మిల్ రూ.12.28 కోట్ల డిఫాల్ట్
- ❍ ఖరీఫ్, రబీ 2021-22కు సంబంధించి 2,821.915 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం బకాయి
- ❍ డిఫాల్ట్ మిల్లర్‌తో పాటు ట్రక్ చిట్టీల్లో సంతకాలు చేసిన మరో వ్యక్తిపై కేసు నమోదు



**పెద్దపల్లి,ఆగస్టు 28(జనంసాక్షి) :**
మంథని మండలంలోని పవన సుత రైస్ మిల్ సీఎంఆర్ బియ్యం డిఫాల్ట్‌కు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథనిలోని రావికంటి పవన్ కుమార్ యాజమాన్యంలోని పవన సుత రైస్ మిల్‌కు ఖరీఫ్, రబీ 2021–22 సీజన్లలో మొత్తం 5,798.080 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగించగా, దానికి సమానంగా 3,891.295 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందించాల్సి ఉందని తెలిపారు. అయితే మిల్లర్ ఇప్పటివరకు 1,069.380 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని మాత్రమే ఎఫ్‌సీఐ/టీజీఎస్‌సీఎస్‌సీఎల్‌కు అందించారని పేర్కొన్నారు.దీంతో 2,821.915 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం బకాయి ఉన్నట్లు తెలిపారు. ఇది 4,211.813 మెట్రిక్ టన్నుల సమాన ధాన్యానికి సమానమని, దీని విలువ రూ.9,82,51,492గా ఉందని పేర్కొన్నారు.25 శాతం పెనాల్టీ రూ.2,45,62,873 కలిపి మొత్తం డిఫాల్ట్ మొత్తం రూ.12,28,14,365గా నిర్ధారించినట్లు తెలిపారు.రబీ 2021–22కు సంబంధించి పవన సుత రైస్ మిల్లుకు అప్పగించిన ధాన్యాన్ని మంథనిలోని శ్రీలక్ష్మి ఎంఆర్ఎం సూరయ్య పల్లి మిల్లుకు తరలించినట్లు తెలిపారు.ఈ వ్యవహారానికి సంబంధించి పీపీసీల ద్వారా సమర్పించిన ట్రక్ చిట్టీలు, జాయింట్ సంతకాలను అధికారులు పరిశీలించగా, శ్రీలక్ష్మి ఎంఆర్ఎం, సూరయ్యపల్లికి చెందిన భాగస్వామి వొల్లాల నవీన్ కుమార్ సంతకాలు ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వానికి అప్పగించిన ధాన్యం స్వీకరణ, అంగీకారానికి సంబంధించిన ట్రక్ చిట్టీల్లో నవీన్ కుమార్ సంతకాలు ఉన్న నేపథ్యంలో ఆయన పాత్రపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పవన సుత రైస్ మిల్ యాజమాని రావికంటి పవన్ కుమార్, శ్రీలక్ష్మి ఎంఆర్ఎం భాగస్వామి వొల్లాల నవీన్ కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బియ్యం విషయంలో డిఫాల్ట్‌కు పాల్పడిన మిల్లర్లపై ప్రభుత్వ ఆదేశాల మేరకు కేసులు,రికవరీ తదితర చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.



## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు
# రాఖీ కట్టిన మంత్రి సీతక్క

**గోదావరిఖని, జనంసాక్షి :**
రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నివాసంలో ఆత్మీయత నిండిన రాఖీ వేడుకలు శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ధనసరి అనసూయ (సీతక్క) ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు రాఖీ కట్టి, రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా సోదర?సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటూ, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ ఆత్మీయ కలయిక కుటుంబ అనుబంధం, సోదరభావానికి ప్రతీకగా నిలిచింది.

# సీఎంఆర్ బియ్యం బకాయిలపై కఠిన చర్యలు
## కలెక్టర్ కోయ శ్రీహర్ష

❍ పవన సుత రైస్ మిల్ రూ.12.28 కోట్ల డిఫాల్ట్

❍ ఖరీఫ్, రబీ 2021-22కు సంబంధించి 2,821.915 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం బకాయి

❍ డిఫాల్ట్ మిల్లర్‌తో పాటు ట్రక్ చిట్టీల్లో సంతకాలు చేసిన మరో వ్యక్తిపై కేసు నమోదు

**పెద్దపల్లి,ఆగస్టు 28(జనంసాక్షి) :**
మంథని మండలంలోని పవన సుత రైస్ మిల్ సీఎంఆర్ బియ్యం డిఫాల్ట్‌కు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథనిలోని రావికంటి పవన్ కుమార్ యాజమాన్యంలోని పవన సుత రైస్ మిల్‌కు ఖరీఫ్, రబీ 2021–22 సీజన్లలో మొత్తం 5,798.080 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగించగా, దానికి సమానంగా 3,891.295 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందించాల్సి ఉందని తెలిపారు.అయితే మిల్లర్ ఇప్పటివరకు 1,069.380 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని మాత్రమే ఎఫ్‌సీఐ/ టీజీఎస్‌సీ ఎస్‌సీఎల్ కు అందించారని పేర్కొన్నారు.దీంతో 2,821.915 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం బకాయి ఉన్నట్లు తెలిపారు. ఇది 4,211.813 మెట్రిక్ టన్నుల సమాన ధాన్యానికి సమానమని, దీని విలువ రూ.9,82,51,492గా ఉందని పేర్కొన్నారు. 25 శాతం పెనాల్టీ రూ.2,45,62,873 కలిపి మొత్తం డిఫాల్ట్ మొత్తం రూ.12,28,14,365గా నిర్ధారించినట్లు తెలిపారు.రబీ 2021–22కు సంబంధించి పవన సుత రైస్ మిల్లుకు అప్పగించిన ధాన్యాన్ని మంథనిలోని శ్రీలక్ష్మి ఎంఆర్ఎం సూరయ్య పల్లి మిల్లుకు తరలించినట్లు తెలిపారు.
ఈ వ్యవహారానికి సంబంధించి పీపీసీల ద్వారా సమర్పించిన ట్రక్ చిట్టీలు, జాయింట్ సంతకాలను అధికారులు పరిశీలించగా,శ్రీలక్ష్మి ఎంఆర్ఎం, సూరయ్యపల్లికి చెందిన భాగస్వామి వొల్లాల నవీన్ కుమార్ సంతకాలు ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు.
ప్రభుత్వానికి అప్పగించిన ధాన్యం స్వీకరణ,అంగీకారానికి సంబంధించిన ట్రక్ చిట్టీల్లో నవీన్ కుమార్ సంతకాలు ఉన్న నేపథ్యంలో ఆయన పాత్రపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పవన సుత రైస్ మిల్ యాజమాని రావికంటి పవన్ కుమార్, శ్రీలక్ష్మి ఎంఆర్ఎం భాగస్వామి వొల్లాల నవీన్ కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బియ్యం విషయంలో డిఫాల్ట్‌కు పాల్పడిన మిల్లర్లపై ప్రభుత్వ ఆదేశాల మేరకు కేసులు, రికవరీ తదితర చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.



## అన్నా చెల్లెలుకు ప్రతీక రక్షాబంధన్ వేడుకలు

వార్తా లోపలి పేజీలో

## నకిలీ కరెన్సీ చలామణి చేస్తున్న
# అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు

- ●మహారాష్ట్రకు చెందిన ముగ్గురు నిందితుల అరెస్ట్..
- ●రూ.91 వేల నకిలీ నోట్లు, కారు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (జనంసాక్షి):**
కామారెడ్డి జిల్లాలో నకిలీ కరెన్సీని చలామణి చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మహారాష్ట్రలోని పర్భణి జిల్లాకు చెందిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.91 వేల విలువైన నకిలీ కరెన్సీ, స్విఫ్ట్ డిజైర్ కారు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.



ఈ కేసుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 26న ఉదయం సుమారు 10:50 గంటలకు పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్‌కు ఓఊ–38–ఎ–2837 నంబర్ గల కారులో నలుగురు వ్యక్తులు వచ్చారు. రూ.2,000 విలువైన పెట్రోల్ పోయించుకుని, చెల్లింపుగా రూ.500 విలువైన నాలుగు నోట్లను అందజేశారు. అవి నకిలీ నోట్లు అని గుర్తించిన పెట్రోల్ బంక్ క్యాషియర్ శ్రీకాంత్ రెడ్డి వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా, నిందితులు కారులో అక్కడి నుంచి పరారయ్యారు.
క్యాషియర్ ఫిర్యాదు మేరకు పిట్లం పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 158/2026 కింద సెక్షన్లు 178, 179, 318(4) తీ/లి 3(5) ఃఔ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఎఖా ఆదేశాల మేరకు బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య, పిట్లం ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుల కదలికలపై నిఘా పెట్టారు.

# అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (జనం సాక్షి)**:ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా పిట్లం మండలంలోని బొల్లక్‌పల్లి, మద్దెల చెరువు గ్రామాల్లో నిర్వహిస్తున్న హియరింగ్ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ శుక్రవారం పరిశీలించారు. తహసీల్దార్, పీడీసీ అధికారులతో కలిసి హియరింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న ధ్రువపత్రాలు, ఆధారాలను పరిశీలించారు.హియరింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. హియరింగ్‌కు హాజరయ్యే ఓటర్లకు అవసరమైన సమాచారం, మార్గదర్శకాలు అందించడంతో పాటు వారి అభ్యంతరాలు, వివరణలను నిబంధనల మేరకు నమోదు చేయాలని సూచించారు.ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి జాబితా సవరణను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, పీడీసీ అధికారి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# రాఖీ కట్టిన కార్మిక మహిళలు



**గోదావరిఖని, జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 జనంసాక్షి** : ఓల్డ్ అశోక్ మేస్త్రి అడ్డా టాపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్మిక మహిళలు హరీష్ రెడ్డికి రాఖీలు కట్టి ఆశీర్వదించారు.హరీష్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలతో పేద కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక భద్రత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని, రానున్న రోజుల్లో కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు మహిళలు, కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టాపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దిగువ యాదగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జహీద్ పాషా, బక్కి కిషన్, కృష్ణస్వామి, చొప్పరి శ్రీనివాస్, నిమ్మరాజుల సాగర్, మేకల రామస్వామి, రంగు దుర్గాప్రసాద్, బోట్ల పోషం, రౌతు గణేష్, రిషి, మామిడాల రాము,కదార్ల ,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో 24 డిమాండ్ల పై ఒప్పందం చేసుకున్నాం




**గోదావరిఖని, జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 జనంసాక్షి** సింగరేణిలో సమ్మె నోటీసు లోని సమస్యల పై 24 డిమాండ్ ల పై యాజమాన్యంతో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సమక్షంలో హైదరాబాద్లో గురు వారం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ జరిపిన చర్చలు సఫలమయ్యాయని, ఇది చారిత్రాత్మక ఒప్పందం అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూని యన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారా మయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో కార్మికుల పెండింగ్ సమస్యల పై 31 డిమాండ్లతో సమ్మె నోటీస్ ఇవ్వగా 24 డిమాండ్లను యాజమా న్యం అంగీకరించిందని, మిగిలిన డిమాండ్లను కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని వారు పేర్కొన్నారు. గత 13 సంవత్సరా లుగా కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడ ంతో ఏఐటియుసి గుర్తింపు సంఘం గా గెలిచిన తరువాత నిరంతరం యాజమాన్యం తో స్ట్రక్చర్ సమావేశాల్లో చర్చించినప్పటికీ పరిష్కారం కాకపోవ డంతో ఏఐటియుసి గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో జూన్ 8 న సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. సమ్మె నోటీసు పై పలు సార్లు చర్చలు జరిపి 24 డిమాండ్ల పై ఒప్పందం చేసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఉద్యోగులు ఈవెనింగ్ కాలేజీలలో చదువుకునే ందుకు ఎన్ఓసీ, ఖాళీ పోస్టుల భర్తీ, పెండింగ్లో ఉన్న 149 మంది డిపెండెంట్లకు త్వరలో ఆఫీస్ ఆర్డర్లు తదితర డిమాండ్ల పరిష్కారానికి యాజమాన్యం అంగీకరించిందని వారు పేర్కొన్నారు. ఈ చర్చల్లో సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు, జీఎంలు అజయ్ కుమార్, కిరణ్ కుమార్, రవి, రాజగోపాల్, ప్రభాకర్, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎం. రంగయ్య లు పాల్గొన్నారని వారు పేర్కొన్నారు. ఈ ఒప్పందం వల్ల సింగరేణి కార్మికులకు ఆర్థిక బెనిఫిట్స్ తో పాటు హక్కులు సాధించి పెట్టడం జరిగిందని, దీనికి సహకరించిన కార్మికుల కు, కార్మిక సంఘాల కు అభినందనలు తెలిపారు. ఏఐటియుసి నిరంతరం కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం కృషి చేయడం జరుగుతుందని వారు అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, ముస్కె సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, శ్రీరాంపూర్ బ్రాంచి నాయకులు గునిగంటి నర్సింగరావు, నాయకులు పెద్దెల్లి శంకర్, పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు, బూడిద మల్లేష్, కే.దేవయ్య, నూనె కొమురయ్య, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓడేడులో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**ముత్తారం ఆగస్టు 28(జనంసాక్షి)**: ఓడేడు గ్రామంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,సిబ్బంది,గ్రామస్తులు,అధికారులు పరస్పరం రాఖీలు కట్టుకుని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు.సోదరభావం,ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను అందరూ కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు.గ్రామంలో ఐక్యత, పరస్పర సహకారం,సోదరభావం మరింత పెంపొందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత గౌడ్,పంచాయతీ సిబ్బంది,పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న మాజీ జెడ్పీటీసీకి కాంగ్రెస్ నేతల పరామర్శ



**ముత్తారం ఆగస్టు 28(జనంసాక్షి)**: మండల మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్మోహన్‌రావును ముత్తారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన కరీంనగర్‌లోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా కాంగ్రెస్ నాయకులు అక్కడికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఏఎంసీ డైరెక్టర్ బొల్లినేని బుచ్చిరావు,ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,ముత్తారం గ్రామ మాజీ సర్పంచ్ తాటిపాముల వకులరాణి శంకర్,గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కె.వి.చారి,ఓరుగంటి రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన గోవిందుల పద్మ



**ముత్తారం ఆగస్టు28(జనంసాక్షి)**: తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబును ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.రక్షాబంధన్ సందర్భంగా మంత్రి కార్యాలయంలో శ్రీధర్‌బాబుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుతో గోవిందుల పద్మ కొద్దిసేపు మాట్లాడారు.రక్షాబంధన్ పండుగ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ సోదర భావానికి ప్రతీకగా రాఖీ కట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మంత్రి శ్రీధర్‌బాబుకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన గోవిందుల పద్మను పార్టీ నాయకులు అభినందించారు.

## చాంపియన్ ను అభినందించిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, జనంసాక్షి** :ఇటీవల జరిగిన ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన పుల్లెల గాయత్రి గోపీచంద్-త్రిసా జాలీ జోడీని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభినందించారు. ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ తో కలిసి వారు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఎమ్మెల్యే లు ,బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీవీ లక్ష్మి పాల్గొన్నారు.

## సదాశివనగర్ సీఐగా ఎస్ వీరయ్య బాధ్యతల స్వీకరణ




**సదాశివనగర్ ఆగస్టు 28 (జనంసాక్షి)** సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా ఎస్. వీరయ్య బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్‌కు చెందిన వీరయ్య గతంలో నిజామాబాద్ జిల్లా పీసీఆర్ లో విధులు నిర్వహించారు. బదిలీపై సదాశివనగర్ సర్కిల్‌కు వచ్చిన ఆయన బాధ్యతలు చేపట్టారు.ఇప్పటివరకు సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన బి. సంతోష్‌కుమార్ బదిలీపై కామారెడ్డి సీసీఎస్ కు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన సీఐ ఎస్. వీరయ్యకు పోలీసు సిబ్బంది, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. సదాశివనగర్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పోతునూరులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**సిరికొండ, ఆగస్టు 28(జనం సాక్షి ):** సిరికొండ మండలం పోతునూరు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎమ్మార్వో రవీందర్ రావు, గ్రామ సర్పంచ్ మహిపాల్ యాదవ్, ఉప సర్పంచ్ రాజలింగం, జీపీఓ నవీన్ కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో రవీందర్ రావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారుల వివరాలు డిజిటల్ విధానంలో అందుబాటులో ఉండటంతో రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరగడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## హెల్మెట్ లేని వాహనదారులకు రాఖీ కట్టి భద్రతా సందేశం ఇచ్చిన కామారెడ్డి ట్రాఫిక్ పోలీసులు



**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి ఆగస్టు 28(జనం సాక్షి)**రాఖీ పండుగ సందర్భంగా కామారెడ్డి ట్రాఫిక్ పోలీసులు వినూత్న రీతిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులకు జరిమానాలు విధించకుండా ప్రేమపూర్వకంగా రాఖీలు కట్టి, హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు ఎంత ముఖ్యమో వివరించారు .కామారెడ్డి డీఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ సీఐ నరహరి ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్, మహిళా ట్రాఫిక్ సిబ్బంది పోలీస్ స్టేషన్



ఎదుట వాహనదారులకు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. హెల్మెట్ లేకుండా వచ్చిన వాహనదారులకు బొట్టు పెట్టి రాఖీ కట్టి, “మీ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలి” అంటూ అవగాహన కల్పించారు.జరిమానాల ద్వారా మాత్రమే కాకుండా, ఆత్మీయతతో కూడిన అవగాహన కార్యక్రమాల ద్వారా వాహనదారుల్లో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణాలను కాపాడే రక్షణ కవచంగా పనిచేస్తుందని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.రాఖీ పండుగ సంద ర్భంగా పోలీసులు చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమం వాహనదారులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎస్ఐ వినయ్ సాగర్‌తో పాటు మహిళా ట్రాఫిక్ సిబ్బంది శోభ, స్వప్న, అనిత, మూసిన్ ఖాన్, తిరుపతి, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనులపై రక్షాబంధన్ నిర్వహించిన బిఎంఎస్



**గోదావరిఖని, జనంసాక్షి ,**:రామగుండం ఏరియా. పరిధి ఓసిపి.5 ప్రాజెక్టుపై కార్మికులతో కలిసి బి ఎం ఎస్ రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ రక్షాబంధన్,రాఖీ కట్టడం భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను బంధాలను బలంగా పెంపొందిస్తూ నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనం అందరం కలిసి దేశానికి రక్ష, సింగరేణి రక్ష, పరిశ్రమ “పరిరక్షణ కొరకు” సింగరేణి వ్యాప్తంగా కార్మికులు పరిశ్రమ పరిరక్షణ కొరకు సమిష్టి ఐక్యత భావంతో పనిచేస్తూ పరిశ్రమను రక్షించుకోవడానికి రక్షాబంధన్ కార్యక్రమం ద్వారా చైతన్యం కావాలని కోరినారు. కార్మిక బంధం,నమ్మకం, రక్షణకు ప్రతీక రక్షాబంధన్ పర్వదినం భారతీయ సంస్కృతిలో అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న పవిత్రమైన అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ పండుగను ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి రోజున ఘనంగా జరుపుకుంటారు. ఈ పండుగలో సోదరి తన సోదరుడి మణికట్టుకు రాఖీ కట్టి, అతని ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అభివృద్ధి కోసం ప్రార్థిస్తుంది. సోదరుడు తన సోదరి గౌరవం, భద్రత, సంక్షేమానికి అండగా ఉంటానని ప్రతిజ్ఞ చేయడం ఈ పండుగలోని ప్రధాన భావం. కార్మికులు కూడా ఈ పండుగ సందర్భంగా పరిశ్రమను పరిరక్షించుకునే విధంగా ప్రగతి పథంలో నడిపించుటకు ప్రతిజ్ఞ చేయాలని కోరినారు.పరిశ్రమ పరిరక్షణ కార్మిక హక్కుల సంరక్షణ కొరకు నిరంతరం పోరాటం చేస్తున్నా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఆందోళన కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేసినారు.దేశవ్యాప్తంగా పనిచేస్తున్న బొగ్గు పరిశ్రమలలో రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం ఏ రాష్ట్రంలో లేదని కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంస్థలో జోక్యం చేసుకొని రాజకీయాలకు అడ్డాగా అడ్రస్ గా మార్చిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటాలను పునర్వ్యవస్థీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం 51 శాతం రాష్ట్ర ప్రభుత్వం 49% ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరినారు. 12వ వేజ్ బోర్డు కమిటీ నోటిఫికేషన్ జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని సత్వరమే పరిష్కార దిశగా చేపట్టాలని డిమాండ్ చేసినారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్ బొగ్గుబకాయలు సుమారు 55 వేల కోట్లు సింగరేణి సంస్థకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆకులు హైరింగ్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, మేడ రామ్మూర్తి ఏరియా కార్యదర్శి, పోరండ్ల వెంకటేశం, సల్వాజి మనోహర్రావు, నరేడ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్‌నగర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**హుస్సేన్‌నగర్, ఆగస్టు 28(జనం సాక్షి ):** హుస్సేన్‌నగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. కొత్తగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులతో రేషన్ సరుకుల పంపిణీ మరింత పారదర్శకంగా, సులభతరంగా మారడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన కుటుంబాలకు అందించేందుకు ఈ కార్డు ఉపయోగపడుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు.స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా కుటుంబ వివరాలు డిజిటల్ విధానంలో నమోదై ఉండటంతో రేషన్ సరుకుల పంపిణీలో పారద ర్శకత పెరుగుతుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు సక్రమంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు రేషన్ కార్డు ఎంతో కీలకమైన గుర్తింపు పత్రంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే భూపతిరెడ్డికి ఈ సందర్భంగా హుస్సేన్‌నగర్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు జీవన్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 జనం సాక్షి:** ఉమ్మడి మానాల పరిధిలో పలు తాండాలలో అభివృద్ధి పనులకు శుక్రవారం ఎన్డిసిసి కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా బడి తండా గ్రామపంచాయతీలో ఐకెపి గోడౌన్, అదేవిధంగా అడ్డగోడు తండాలో వివో బిల్డింగ్ లకు స్థానిక సర్పంచులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం స్కూల్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో 30 లక్షలతో నిర్మించబడుతున్న ఐకెపి భవనంను ఉమ్మడి మానాలకు సంబంధించిన వివిధ గ్రామాల సర్పంచులు, తండా పెద్దమనుషులు కలిసి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం వచ్చిన నిధులనుండి ఉమ్మడి మానాల గ్రామపంచాయతీలోని 9 గ్రామ పంచాయతీలలో అడ్డగోర్ తండా గ్రామపంచాయతీ జ్యాగవత్ తండా గ్రామపంచాయతీ వీరున్ తండా గ్రామపంచాయతీచింతమంతాండాగ్రామపంచాయతీ,స్కూల్ తండా గ్రామపంచాయతీ, సర్పంచ్ తండా గ్రామపంచాయతీ, మానాల గ్రామపంచాయతీలలో 30 లక్షల చొప్పున గోడౌన్స్ నిర్మాణానికి పూనుకోవడంజరిగింది. ఇందుకసహకరించినటువంటి రాష్ట్ర ప్రభుత్వా విప్ ఆది శీనన్న కి జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. మారుమూల ప్రాంతాలలో గోడౌన్ లా నిర్మాణం ద్వారా ఒక్కోసారి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోయినప్పుడు దాని దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామ పంచాయతీలో కూడా ధాన్యాన్ని గాని, రబి సీజన్లో గాని ఫర్టిలైజర్ అదేవిధంగా సీడ్స్ స్టోరేజ్ చేసుకోవడానికి అవకా శం ఉన్న కారణంగా ఈ ఉమ్మడి మానాల పంచాయతీలలో ఆరు మంజూరు చేయడం జరిగిం ది. ఇంకో మూడు గ్రామాల్లో కూడా మంజూరు చేపించుకుంటాం అని తెలిపారు. మ్ జలపతి,సర్పంచ్ రాందాస్, సర్పంచ్ కిషన్, సర్పంచ్ రాజు, సర్పంచ్ గంగాధర్, సర్పంచ్ రాజు, సర్పంచ్ భూక్యా జవర్, ఉప సర్పంచ్ శిరీష వినోద్, గూగులోత్ రాందాస్, మదన్ లాల్, గజంలాల్, జక్కు మోహన్, వంశీ,లింగారెడ్డి, దాసరి అశోక్, లాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తునూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష



**సదాశివనగర్ ఆగస్టు 28 (జనంసాక్షి)** సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి (జెడ్పీ సీఈవో) చందర్ నాయక్ గురువారం పరిశీలించారు. బోర్‌వెల్ రీచార్జింగ్ ఇంకుడు గుంత, మురుగు కాలువ చివరి భాగంలో నిర్మించిన ఇంకుడు గుంత, ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణాలను పరిశీలించి వాటి పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి పనుల పురోగతిపై సమీక్షించారు. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచిం చారు. అనం తరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సీఈవో రికార్డులను పరిశీలించి వైద్య సేవలపై వివరాలు తెలుసుకు న్నారు .గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ రాజయ్య, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్, ఐకేపీ సీసీ, పంచాయతీ కార్యదర్శి రాహుల్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.



# 129 మంది ఓటర్ల మ్యాపింగ్ వ్యత్యాసాలకు చెక్



**సిరికొండ , ఆగస్టు 28(జనం సాక్షి ):** జిల్లా ఎన్నికల అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు సిరికొండ మండలం పోత్నూర్ గ్రామంలో ఓటర్ల మ్యాపింగ్‌కు సంబంధించిన వ్యత్యాసాలను సరిచేసే ప్రక్రియను శుక్రవారం నిర్వహించారు. సిరికొండ తహసీల్దార్ రవీందర్ రావు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, ఎన్నికల సిబ్బంది గ్రామంలో ఓటర్ల వివరాలను పరిశీలించి, మ్యాపింగ్‌కు సంబంధించిన అవసరమైన సవరణలు, అప్‌డేట్లు చేపట్టారు. మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా పోత్నూర్ గ్రామానికి చెందిన 129 మంది ఓటర్లకు నోటీసులు రావడంతో, వారికి సంబంధించిన ఆధారాలను అధికారులు పరిశీలించారు. అనంతరం అవసరమైన పత్రాలు, వివరాలను ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేసి ప్రక్రియను పూర్తి చేశారు. ఓటర్ల వివరాల్లో ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా, మ్యాపింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం ఖచ్చితంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారుసిరికొండ తహసీల్దార్ రవీందర్ రావు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, ఎన్నికల సిబ్బంది గ్రామంలో ఓటర్ల వివరాలను పరిశీలించి, మ్యాపింగ్‌కు సంబంధించిన అవసరమైన సవరణలు, అప్‌డేట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్పంచ్ మహిపాల్, , బీఎల్ఓ లింబా రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, పోత్నూర్ గ్రామ పాలనా అధికారి నవీన్, ఇతర గ్రామ పాలనా అధికారులు పాల్గొన్నారు. సంబంధిత ఓటర్ల నుంచి అవసరమైన ఆధారాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో మ్యాపింగ్‌కు సంబంధించిన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ నివాసంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28 (జనం సాక్షి)**రక్షాబంధన్ పండుగ సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నివాసంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన మహిళలు ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలతో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆప్యాయంగా మమేకమై, వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు ఎమ్మెల్యే నివాసంలో సంతోషకర వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు

## అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీకగా రాఖీ వేడుక



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (జనం సాక్షి)రాఖి పౌర్ణమి సందర్భంగా బాన్సువాడలోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డికి ఆయన అక్క దొడ్ల సత్యవతి రాఖీ కట్టి ఆత్మీయంగా ఆశీర్వదించారు. అన్నాచెల్లెళ్ల అనుబంధం, అక్కాతమ్ముళ్ల ఆప్యాయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని ఈ ఆత్మీయ వేడుక జరిగింది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాఖీ పండుగ ప్రతి కుటుంబంలో ప్రేమ, నమ్మకం, ఆప్యాయతలను మరింత బలపరచాలని ఆకాంక్షించారు. అన్నాచెల్లెళ్ల అనుబంధం, అక్కాతమ్ముళ్ల ఆత్మీయత ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతురాలి కుటుంబాన్నిపరామర్శించిన ఏఎంసీ చైర్మన్ సర్పంచ్



**రుద్రంగి ఆగస్టు 28( జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త స్వర్గం పరంధాములు, స్వర్గ ప్రభాకర్ మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, మండల అధ్యక్షుడు ఎర్రం గంగా నరసయ్య పరామర్శించి అంత్యక్రియలు పాల్గొన్నారు. వీరి వెంట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తర్రే లింగం, మాజీ దేవస్థానం చైర్మన్ కొమిరే శంకర్, పల్లి గంగాధర్ తదితరులు ఉన్నారు.

## బేతిగల్ లో సర్ అనాలసిస్ అభ్యంతరాల స్వీకరణ



**వీణవంక ఆగస్టు 28 (జనం సాక్షి)**వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో సర్ డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో అభ్యంతరాలను తహసీల్దార్ రమేష్ స్వీకరించారు.వీణవంక మండలంలోని 26 గ్రామాలలో సర్ డ్రాఫ్ట్ లిస్టును ఆగస్టు 27 గురువారం రోజున మండలంలోని గ్రామ పంచాయతీలలో గ్రామసభలలో బిఎల్వోలు చదివి వినిపించారు.శుక్రవారం రోజున తహసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో సర్ డ్రాఫ్ట్ లిస్టులో అవకతవకలు,నాన్ మ్యాపింగ్,ఓటు నమోదు చేసుకొని వారికి నోటీసులు జారీ చేశారు. అనంతరం ఓటర్ల నుండి అభ్యంతరాలను స్వీకరించారు. అనంతరం తహసీల్దార్ రమేష్ మాట్లాడుతూ.ప్రతి గ్రామంలో బిఎల్వోలు,సర్ డ్రాప్ లిస్టును,మరో మారు ప్రక్షాళన చేస్తూ,ప్రతి పోలింగ్ బూత్ లో పారదర్శకమైన ఓటర్ లిస్ట్ తయారీకి సహకరించాలని కోరారు.

## ఘనంగా మార్కండేయ స్వామి శోభాయాత్ర



**రుద్రంగి అగస్టు 28 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో నూలు పౌర్ణమి,రాఖీపౌర్ణమి సందర్భంగా మార్కండేయ స్వామి శోభాయాత్రను శుక్రవారంఘనంగా జరుపుకున్నారు.పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఓ ట్రాక్టరైపై మగ్గం పెట్టి వస్త్రాన్ని నేశారు. మరో ట్రాక్టర్లో శంకరుడు,మార్కండేయుడు,యముడు, చిత్రగుప్తుడు,బటులు,వివిధ వేషాధారణలో శోభాయాత్రను పుర వీధుల గుండా నిర్వహించారు. మార్కండేయ శోభాయాత్ర అనంతర మగ్గంపై వేసిన వస్త్రాన్ని వేలం వేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు మంచే రమేష్ సంఘ సభ్యులు నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

## ట్రాఫిక్ అవగాహన సదస్సు



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి గోదావరిఖనిలో రక్షాబంధన్ పండుగ పురస్కరించుకొని ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ ఆదేశానుసారం రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక మున్సిపల్ చౌరస్తా వద్ద హెల్మెట్ ధరించి వచ్చిన వారికి రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు.మీ రక్షనే మీ కుటుంబ శ్రీరామరక్ష అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ బి రాజేశ్వరరావు, ఎస్సై. జి.హరి శేఖర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ హమాలి మిల్ వర్కర్ యూనియనన్ జిల్లా సదస్సును జయప్రదం చేయండి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 జనం సాక్షి** :హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 29న నిజామాబాద్ నగరంలోని ఐఎఫ్టియు నగర కమిటీ ఆఫీస్ ద్వారా నగర్ లో జరిగే సదస్సును హమాలి,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు డి, మల్లికార్జున్ పిలుపునిచ్చారు. సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ హమాలీ కార్మికుల సమావేశం నిర్వహిoచి ఆ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, హమాలీ కార్మికులకు 50 సంవత్సరాలు దాటిన తర్వాత 5000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈ సమావేశంలో ఆయన కోరారు. హమాలి కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు, మార్కెట్ యార్డులు హమాలీ కార్మికులు పనిచేస్తున్న చోట విశ్రాంతి భవనము ఏర్పాటు చేయాలని అలాగే హమాలీ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు నగర కార్యదర్శి ఏం శివకుమార్, ముల్లే హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మచ్చ .మోహన్, హమాలి నాయకులు దాసు, వీరయ్య, పసుపు డోల్ వర్కర్స్ నాయకులు సుశాంత్, లలిత, రిక్షా హోమాలి వర్కర్స్ యూనియన్ వకీల్, అన్వర్, ఐ ఎఫ్ టి యు నగర నాయకులు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వరదలపై బీఆర్ఎస్ ఆరోపణలు అవాస్తవం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28: (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణంలో గతేడాది సంభవించిన వరదల విషయంలో బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. వరదలు సంభవించిన సమయంలో బీఆర్ఎస్కు చెందిన ఏ ఒక్క నాయకుడు, కార్యకర్త కూడా సహాయక చర్యల్లో పాల్గొనలేదని ఆరోపించారు. వరదల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.11 వేల చొప్పున అందించామని చెప్పారు.ముఖ్యమంత్రి పర్యటన అనంతరం వరద నష్ట నివారణ, సత్వర పనుల కోసం ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసిందని, వరద నష్టంపై షబ్బీర్ అలీ ముఖ్యమంత్రికి వివరించి నిధులు తీసుకువచ్చారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సీఆర్ఆర్ ఫండ్స్ కింద రూ.50 కోట్ల ప్రతిపాదనలు పంపగా రూ.25 కోట్లు మంజూరయ్యాయని, ఎఫ్డీఆర్ కింద రూ.16 కోట్లు, యూఐడీఎఫ్ కింద రూ.18.70 కోట్లు వచ్చినట్లు పేర్కొన్నారు.వరద నీరు సజావుగా వెళ్లేందుకు స్ట్రాం కాలువల నిర్మాణం, అభివృద్ధి పనులను రూ.8.80 కోట్లతో చేపట్టేందుకు నిర్ణయించామని, ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు.. పార్టీ ఖాతాలోని నిధుల నుంచి కనీసం రూ.100 కోట్లు కామారెడ్డి అభివృద్ధికి తీసుకురావాలని సవాల్ చేశారు.ఈ సమావేశంలో గూడెం శ్రీనివాస్‌రెడ్డి, పండ్ల రాజు, రాజా గౌడ్, గోనె శ్రీనివాస్, ఇప్ప శ్రీనివాస్, గుడుగుల శ్రీనివాస్, కౌన్సిలర్లు, అంజద్, జావిద్, కాళ్ల గణేష్, గంగాధర్, యూనుస్, సిద్ధిక్, అన్వర్ అహ్మద్, లడ్డు, రాజు, కల్లెం సత్యం, కన్నయ్య, కిరణ్, హనుమాన్ల రవి, లక్కపతిని గంగాధర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాఖీ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 28, ( జనం సాక్షి)**రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్‌లోని ప్రభుత్వ వయోవృద్ధుల, వికలాంగుల వసతి గృహం, శిశు గృహంలో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి ముఖ్య అతిథిగా హాజరై వయోవృద్ధులు, వికలాంగులు, చిన్నారులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి వయోవృద్ధులు, వికలాంగులు, చిన్నారులతో ఆత్మీయంగా మమేకమై వారి యోగక్షేమాలను అడిగి



తెలుసుకున్నారు. శిశు గృహంలోని చిన్నారులకు రాఖీలు కట్టించి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. చిన్నారులు, వయోవృద్ధులు, వికలాంగులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.రక్షాబంధన్ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధం, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని సరస్వతి తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని వసతి గృహాల్లో నివసిస్తున్న వయోవృద్ధులు, వికలాంగులు, చిన్నారులకు పండుగల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మీయత, భద్రత, సంతోషం, కుటుంబ భావన పెంపొందుతాయని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ వయోవృద్ధులు, వికలాంగులు, అనాథ పిల్లల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి వారికి అండగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో మిషన్ వాత్సల్య సిబ్బంది, ప్రొటెక్షన్ ఆఫీసర్ పూదరి శాంత, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది సుందరగిరి సాయికిరణ్ గౌడ్, శిశు గృహ ఏఎన్ఎం మెట్టు రమాదేవి, కౌన్సిలర్ కీర్తి, వసతి గృహాల సిబ్బంది, ఆయాలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ కరెన్సీ చలామణి చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28: (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లాలో నకిలీ కరెన్సీని చలామణి చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మహారాష్ట్రలోని పర్భణి జిల్లాకు చెందిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.91 వేల విలువైన నకిలీ కరెన్సీ, స్విఫ్ట్ డిజైర్ కారు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 26న ఉదయం సుమారు 10:50 గంటలకు పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్‌కు ఎంహెచ్-38-ఎ-2837 నంబర్ గల కారులో నలుగురు వ్యక్తులు వచ్చారు. రూ.2,000 విలువైన పెట్రోల్ పోయించుకుని, చెల్లింపుగా రూ.500 విలువైన నాలుగు నోట్లను అందజేశారు. అవి నకిలీ నోట్లు అని గుర్తించిన పెట్రోల్ బంక్ క్యాషియర్ శ్రీకాంత్ రెడ్డి వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా, నిందితులు కారులో అక్కడి నుంచి పరారయ్యారు.క్యాషియర్ ఫిర్యాదు మేరకు పిట్లం పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 158/2026 కింద సెక్షన్లు 178, 179, 318(4) 3(5) బీఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, గారి ఆదేశాల మేరకు బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య, పిట్లం ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. .ప్రజలకు పోలీసుల సూచన తక్కువ మొత్తంలో అసలు డబ్బులు ఇస్తే రెట్టింపు నకిలీ కరెన్సీ ఇస్తామని చెప్పే వ్యక్తులను నమ్మవద్దని పోలీసులు సూచించారు. నకిలీ కరెన్సీని కొనుగోలు చేయడం, కలిగి ఉండడం లేదా చలామణి చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని తెలిపారు. నకిలీ నోట్ల చలామణికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ యూనిఫాం కుట్టు పనుల పరిశీలన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28 (జనం సాక్షి** )మాచారెడ్డి మండలం లచ్చాపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) హియరింగ్ ప్రక్రియను అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి శుక్రవారం పరిశీలించారు. హియరింగ్‌లో భాగంగా అందుతున్న దరఖాస్తులు, ఓటర్లు సమర్పిస్తున్న ధృవపత్రాలు, సంబంధిత రికార్డులను ఆయన పరిశీలించారు.అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు కొనసాగకుండా నిబంధనల ప్రకారం పరిశీలనను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. హియరింగ్‌కు హాజరయ్యే ఓటర్లకు అవసరమైన సమాచారం, సహకారం అందించాలని ఆదేశించారు.అనంతరం లచ్చాపేట గ్రామంలో విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా యూనిఫాం లను నాణ్యతతో కుట్టాలని, నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు సకాలంలో అందించాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరళ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాఖీ కట్టిన కార్మిక సంఘాల నాయకులు



**8వ కాలనీ (జనంసాక్షి)ఆగస్టు 28**: రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్జీ-2 ఏరియా స్టోర్స్‌లో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రామగుండం రీజినల్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు, పర్మినెంట్ కార్మికులకు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ.మీరు మాకు రక్ష.. మేము మీకు రక్ష.. మనమందరం దేశానికి, ధర్మానికి రక్ష అనే సందేశంతో కార్మికుల మధ్య సోదరభావాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ చెన్నూరి రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు మారెపల్లి శ్రీనివాస్, అంకం కుమార్, పొట్ల శశాంక్ రమేష్, బీఎంఎస్ నాయకులు మీనుగు సంతోష్, ముత్యాల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా బీఎంఎస్ నాయకులు, ఏఎల్‌పీ పిట్ సెక్రటరీ మీనుగు సంతోష్ ఆధ్వర్యంలో గని ఆవరణలో సింగరేణి పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు అరకాల ప్రసాద్ గౌడ్, అనప రమేష్తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పైప్ లైన్ ధ్వంసం చేసిన దుండగులు



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 28 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని సముందర్ తండా గ్రామంలో గ్రామస్తులకు తాగునీరు అందించుటకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో "హర్ ఘర్ జల్" అనే ఉద్దేశంతో రెండు రోజుల కిందట మంచి నీటి పైప్ లైన్ ఏర్పాటు చేశారు. గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద పైప్ లైన్ ధ్వంసం చేసినట్లు సర్పంచ్ దేవసత్ హారిక తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలి కానీ ఇలా ధ్వంసం చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు సమస్యను తెలియజేసినట్లు తెలిపారు.

## మార్కండేయ మందిరంలో రక్షాబంధన్



**బాల్కొండ న్యూస్ 28 ఆగస్టు( జనం సాక్షి)**నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో సుప్రసిద్ధ అతిప్రాచీన బ్రహ్మ సూత్రం గలా శివాలయం మార్కండేయ మందిరంలో పద్మశాలి కులం పెద్దలు పాలక వర్గంఅందే వెంకటగిరి.కుందరం శ్రీనివాస్ . బుస రత్నకార్ మేక నాగేష్ తౌటి కోటేశ్వర్ భోగ భూమేష్ మరియు ఆలయకమిటీ నేతృత్వంలో నేడు రక్షబంధన్ పూర్ణిమను పురస్కరించు కొని ప్రత్యేక పూజలో భాగంగా ఉదయం నుండి బ్రహ్మ సూత్ర శివ లింగం స్వామి కి నామక చమకం అన్నపూజ అర్చన అభిషేకాలు నిర్వహించారు అనంతరం పద్మశాలిలా ఆరాధ్య దైవం మార్కండే భగవాన్. గాయత్రి మాతకుప్రత్యేక పూజలు గణేష్ జోషి వేదపండితులు నిర్వహించారు అన0తరం మార్కండేయ మందిర్ చుట్టు ప్రదక్షిణలు భజన మేల తాలలచే శివ నామస్మరణా చే జరిగింది వేదపండితుల గాయత్రి మంత్రోచ్ఛరణ చే ముక్కుమ్మడి గా ఏకకాలంలో రక్షబంధన్ జంధ్యం ధారణ జరిగింది అనంతరం భజన ఆధ్యాత్మిక పరులు సాయగౌడ్.రాజ్ కుమార్.కటకమ్ గంగాధర్ సుంకం శ్రీనివాస్ లకు శాలువల తో సన్మానించారు. మార్కండేయ మందిర పరిసరాలు శివనామ స్మరణచే మారుమోగింది

## అంగన్వాడి టీచర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సూపర్వైజర్



**ముస్తాబాద్ ఆగస్టు 28( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం చికోడ్ గ్రామంలో అనారోగ్యంతో అంగన్వాడి టీచర్ మృతి చెందారు ఆ కుటుంబానికి అంగన్వాడి సూపర్వైజర్ అనూష 20,000 రూపాయలు అంగన్వాడి టీచర్ లక్ష్మి కుటుంబానికి అందించారు.

# ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



**సదాశివనగర్, ఆగస్టు 28 (జనంసాక్షి)**సదాశివనగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో రాఖీ పండుగ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ సందర్భంగా సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. సోదరులు తమ సోదరీమణులకు బహుమతులు అందజేసి, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.మండలంలోని తదితర గ్రామాల్లో ఉదయం నుంచే రాఖీ పండుగ సందడి నెలకొంది. పట్టణాలు, ఇతర ప్రాంతాల్లో ఉంటున్న సోదరులు సైతం స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపించింది.చిన్నారులు, యువతులు, మహిళలు రంగురంగుల రాఖీలను కొనుగోలు చేసి తమ సోదరులకు కట్టారు. కొన్ని కుటుంబాల్లో సోదర--సోదరీమణులు ఒకచోట చేరి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి రాఖీలు కట్టుకున్నారు.అనంతరం పరస్పరం స్వీట్లు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.రాఖీ పండుగ కేవలం రాఖీ కట్టుకునే వేడుక మాత్రమే కాకుండా సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర నమ్మకం, బాధ్యతలకు ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకచోట చేరడంతో గ్రామాల్లో సందడి నెలకొంది.మహిళలు తమ సోదరుల క్షేమాన్ని కోరుకుంటూ రాఖీలు కట్టగా, సోదరులు తమ సోదరీమణుల రక్షణకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## అన్నా చెల్లెల బంధానికి ప్రతీక రాఖీ



**మంథని, ఆగస్టు 28,( జనంసాక్షి ) :** అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ ప్రతీకగా నిలుస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రాఖీ పండుగను పురస్కరిం చుకుని శుక్రవారం మంథనిలోని రాజగృహలో రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సోదరీమణులు శంకరమ్మ, శశికళ లు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా రాఖీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని, అక్కకు, చెల్లెకు ప్రాణం పోయేవరకు తోడుగా ఉంటానని భరోసా కల్పించేలా రాఖీ కడుతారని ఆయన తెలిపారు. రాఖీ పండుగతో సోదరబావం పెంపొందుతుందని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు రాఖీ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుం టారని అన్నారు. నాకు నీవు రక్షా నేను నీకు రక్షా అంటూ ఆప్యాయతను చాటుతూ అన్నయ్యకు చెల్లెల్లు, తమ్ముళ్లకు అక్కలు రాఖీలు కడుతారని ఆయన వివరించారు. అనంతరం పలువురు మహిళలు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు రాఖీలు కట్టారు. అలాగే మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ పలువురు ముస్లిం, మైనార్టీ నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గ ప్రజలకు, సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మాలల చలో సెక్రటేరియట్‌ను విజయవంతం చేయాలి



**శంకరపట్నం ఆగష్టు 28 (జనంసాక్షి)**మాలలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు ఈ నెల 31న నిర్వహించనున్న 'మాలల చలో సెక్రటేరియట్' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు శంకరపట్నం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించారు.జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాలలకు రాజ్యాంగబద్ధంగా, నిబంధనల ప్రకారం దక్కాల్సిన విద్యా, ఉద్యోగ అవకాశాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆరోపించారు. మాలలకు కేటాయించిన 5 శాతం రిజర్వేషన్ అమలులో కూడా అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 99లో రోస్టర్ పాయింట్ల కేటాయింపుపై తమకు తీవ్ర అభ్యంతరం ఉందని మేడి అంజయ్య తెలిపారు. 20 రోస్టర్ పాయింట్లలో మాలలకు రెండు పాయింట్లు కేటాయించి, వారికి సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల అమలులో మాలల హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.మాలల విద్యా, ఉద్యోగ హక్కుల పరిరక్షణ కోసం ఆగస్టు 31న హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ వద్ద నిర్వహించే 'చలో సెక్రటేరియట్' కార్యక్రమానికి మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మేధావులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. మాలల ఐక్యతను చాటిచెప్పుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.. మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు 'చలో సెక్రటేరియట్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మాల కుటుంబం నుంచి ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా గొంతు వినిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకుడు దామెర సత్యం, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ లింగం కుమార్, మండల నాయకులు బక్కి రాజనర్సు, ఖమ్మం జయరాములు, డా. బక్కి శ్రీనివాస్, బక్కి అశోక్, కత్తెరమల్లబక్కి వెంకటేష్, గునిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారహా స్వామిని దర్శించుకున్న జూనియర్ సివిల్ కోర్టు జడ్జి




**కమాన్ పూర్, ఆగస్టు 28, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం లోని స్వయంభు శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానంకి అచ్చంపేట జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి గుళ్ల స్పందన కుటుంబ సమేతంగా విచ్చేసి శుక్రవారం స్వామివారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ దేవస్థానం డైరెక్టర్స్ బుస శ్రీనివాస్ గౌడ్, చాట్ల రాయమల్లు, కొంతం శ్రీనివాస్ ఆలయ అర్చకులు రామానుజం, ఆలయ సిబ్బంది తదితరులు వారిని శాలువతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.

### హుస్సేన్ నగర్‌లో అరుదైన రస్టీ స్పాటెడ్ క్యాట్ మృతి

**సిరికొండ ఆగష్టు 28 (జనం సాక్షి )**సిరికొండ మండలంలోని హుస్సేన్ నగర్ బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నంబర్ 408లో బొడ్డు మామిడి చెరువు సమీపంలో రోడ్డు పక్కన అరుదైన రస్టీ స్పాటెడ్ క్యాట్ (తుప్పు రంగు మచ్చల పిల్లి) మృతి చెందినట్లు అటవీశాఖ అధికారి నర్సింగ్ రావు, తెలిపారు. మృతదేహాన్ని పరిశీలించిన అధికారులు ఇది రస్టీ స్పాటెడ్ క్యాట్‌గా నిర్ధారించారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం షెడ్యూల్-1లో ఉన్న ఈ జంతువు అరుదైనదని పేర్కొన్నారు.సిరికొండ అటవీ క్షేత్రాధికారి అనుమానాస్పద వన్యప్రాణి మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవపరీక్ష అనంతరం మృతికి గల కారణాలు వెల్లడిస్తామని తెలిపారు.అటవీ ప్రాంతాల్లో ప్రయాణించే వాహనదారులు గంటకు 30 కిలోమీటర్లకు మించకుండా వాహనాలు నడిపి వన్యప్రాణుల రక్షణకు సహకరించాలని జిల్లా అటవీశాఖాధికారి కోరారు.

## మల్లాపూర్ లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**మల్లాపూర్ ఆగస్టు28 (జనం సాక్షి)**మల్లాపూర్ మండల కేంద్రం లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. పండుగను పురస్కరించుకుని గ్రామ 14వ వార్డు సభ్యురాలు ఏనుగు లక్ష్మి స్థానిక సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ కు, ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి గార్లకు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.సమాజంలో అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని, గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధుల మధ్య ఉన్న బంధాన్ని చాటుతూ వార్డు సభ్యురాలు సర్పంచ్, ఉప సర్పంచ్ మణికట్టుకు రక్షా సూత్రాన్ని కట్టారు. గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌తో పాటు కలిసి నడుస్తున్న తామంతా ఒకే కుటుంబానికి చెందిన వారిలా భావిస్తున్నామని ఈ సందర్భంగా ఏనుగు లక్ష్మి పేర్కొన్నారు.రాఖీ కట్టిన వార్డు సభ్యురాలికి సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, పండుగ కానుకను అందజేశారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా వార్డు సభ్యులందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా సీఎం రేవంత్ అన్న బోలా శంకరుడు

చిగురుమామిడి ఆగస్టు 28 (జనంసాక్షి):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బోలా శంకరుడి వంటివారని,కోపం వస్తే తాండవం చేస్తూనే కాలకూట విషాన్ని సైతం మింగే శక్తిని ఆ భగవంతుడు ఆయనకు ప్రసాదించాడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, హైదరాబాద్ యూసుఫ్‌గూడ మాజీకార్పొరేటర్ గుర్రం మురళీ గౌడ్ కొనియాడారు. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని చిగురుమామిడి మండల కేంద్రంలోని శ్రీమహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మురళీ గౌడ్ మాట్లాడుతూ రాఖీ పండుగ వేళ రాష్ట్రంలోని మహిళలందరి ఆశీస్సులు సీఎం రేవంత్ రెడ్డికి ఉంటాయని, ఆయన మరో పదేళ్లపాటు సీఎంగా కొనసాగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తూ ప్రజలందరి మనసులను ముఖ్యమంత్రి గెలుచుకుంటున్నారన్నారు .హైదరాబాదులో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ (హై ఫై సిటీ)



హైటెక్ సిటీని మించి అద్భుతంగా రూపుదిద్దుకుంటోందని చెప్పారు. ఈ ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో భాగ్యనగరం దశ,దిశ మారి,ప్రపంచ పటంలో విశ్వనగరంగా అభివృద్ధి చెందుతుంద న్నారు.దేశ వ్యాప్తంగా ఎంతోమందికి ఇది ఉపాధి కల్పిస్తూ, సుఖ జీవనాన్ని అందిస్తోందని, దీనివల్ల పొరుగు రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు భారీగా పెరిగాయని పేర్కొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ప్రగతి ప్రస్థానం.రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గంలో చేపట్టిన పల్లె పల్లెకు పొన్నమన్న కార్యక్రమం అత్యంత విజయవంతంగా కొనసాగుతుండడం సంతోషకరమని మురళి గౌడ్ అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,గ్రామాల అభివృద్దే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ కార్యక్రమం సాగుతోందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందించాలనే లక్ష్యంతో మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న ఈ సుదీర్ఘ యాత్రకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలుకు తున్నారని తెలిపారు .హుస్నాబాద్ నియోజ కవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలంటే ,మంత్రి పొన్నం లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని మురళీ గౌడ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ప్రయాణికుల సౌకర్యార్థం ముందస్తు టికెట్ బుకింగ్ సద్వినియోగం చేసుకోండి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 జనం సాక్షి :టీజీఎస్‌ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్ పరిధిలో ప్రయాణించే ప్రయాణికులు ముందస్తు టికెట్ బుకింగ్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ రీజినల్ మేనేజర్ జి వి కె కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు .ప్రయాణికులు ముందస్తుగా రిజర్వేషన్ చేసుకుని టికెట్లను బుక్ చేసుకోవడం ద్వారా తమకు అనుకూలమైన సమయానికి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని చేయవచ్చని తెలిపారు. ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకోవడం వల్ల ప్రయాణ సమయంలో ఇబ్బందులు, ఆలస్యాలు లేకుండా తమ ప్రయాణాన్ని ముందుగానే ప్రణాళికచేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.31 అనగా సోమవారం నాడు స్వస్థలానికి లేదా తిరుగు ప్రయానం రోజుల్లో ప్రయాణించే ప్రయాణికులకు ముందస్తు టికెట్లను వెబ్సైట్ ద్వారా టికెట్ బుకింగ్ చేసుకోవచ్చని, రిజర్వేషన్ కౌంటర్ నందు కూడా టిక్కెట్ బుక్ చేసుకునే సౌకర్యం కలదని తెలిపారు. అంతేకాకుండా, ప్రయాణికులు ముందస్తుగా చేసుకునే



బుకింగ్ లేద ప్రయాణికుల రద్దీని అంచ నా వేసి, అవసరానికి అనుగుణంగా అదనపు బస్సులను ఏర్పాటు చేసే అవకాశం టీజీఎస్‌ఆర్టీసీకి ఉంటుంది. తద్వారా ప్రయాణికులకు మరింత మెరుగైన, అందిం చవచ్చని రీజినల్ మేనేజర్ తెలిపార ు.కావున ప్రయాణికులందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకోవాలని కోరారు.

## బీజేపీ అగ్ర నేతలకు రాఖీ కట్టిన సంధ్యారాణి



**గోదావరిఖని, జనంసాక్షి** :అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి పలువురు బీజేపీ ప్రముఖులను ఈరోజు హైదరాబాద్ లోని వారి నివాసాల్లో కలిసి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావుని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి లిబండి సంజయ్ ని మల్కాజ్‌గిరి ఎంపీ లిఈటల రాజేందర్ కు శుక్రవారం వారి నివాసాల్లో కలిసి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.రాఖీ పండుగ కేవలం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి మాత్రమే కాకుండా సోదరభావం, పరస్పర విశ్వాసం, ఆత్మీయత, సమాజ ఐక్యతకు ప్రతీక అని కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. మన కుటుంబాల మధ్య ఉన్న ప్రేమాభిమానాలు సమాజం మొత్తం విస్తరించి, ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు.దేశ రక్షణ, ప్రజా సేవ, సమాజ సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులకు రాఖీ కట్టి వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని కందుల సంధ్యారాణి తెలిపారు.ఈ రాఖీ పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందాన్ని, ఆత్మీయతను నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

## కరీంనగర్ బస్ స్టేషన్లో రాఖీ రద్దీని పర్యవేక్షించిన రీజనల్ మేనేజర్



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 28 (జనంసాక్షి) :** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని కరీం నగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్. భూపతిరెడ్డి, జోన్ సెక్యూరిటీ అధికారి టి. భామ్రావు లతో కలిసి కరీంనగర్ బస్ స్టేషన్లో ఉండి అన్ని రూట్లలో ప్రయాణీకుల రద్దీని, బస్సుల అందుబాటును పర్యవేక్షించారు. ఈ క్రమములో కరీంనగర్ 1, కరీంనగర్ 2 డిపోలను సందర్శించి ప్రయాణీకుల సౌకర్యార్థం డిపోలోని అన్ని బస్సులను నడిపించాలని, బస్ స్టేషన్లో ఉండి ట్రాఫిక్ క్లియరెన్సు పర్యవేక్షించాలని డిపో మేనేజర్లు ఐ. విజయమాధురి, కరీంనగర్ 1 డిపో, ఎం. శ్రీనివాస్, కరీంనగర్ 2 డిపోలకు సూచించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ బి.రాజు మాట్లాడుతూ... ప్రయాణీకులను వారివారి గమ్య స్థానాలకు చేరవేయుటలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్, కండక్టర్లు, ఇతర సిబ్బందికి ప్రత్యేక అభినందనలు, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రయాణీకులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ భద్రతతో కూడిన సుఖవంతమైన ప్రయాణానికి ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించి సంస్థను ఆదరించాలని కోరారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ కు సన్మానం



**ఎడపల్లి, ఆగస్టు 28 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ చిలుక రవిని శుక్రవారం పద్మశాలి సంఘం రెండవ తర్ప సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి చైర్మన్ చిలక రవి మరియు ధర్మకర్త మండలి సభ్యులు ఉడుత గంగాధర్ లను పద్మశాలి సంఘం రెండవ తర్ప సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రెండవ తర్ప అధ్యక్షులు కోట రాములు, ఉపాధ్యక్షులు ప్రవీణ్, కార్యదర్శి పద్మశాలి నరసయ్య, జిందం రాజు, ఓం ప్రకాష్, కిషన్, రాందాస్ తో పాటు కుల బాంధవులు పాల్గొన్నారు.

## బోధన్ ఆర్టీసీ డిపోలో రక్షాబంధన్ వేడుకలు



**బోధన్, ఆగస్టు 28 ( జనంసాక్షి ) :** బోధన్ ఆర్టీసీ డిపోలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మహిళా కండక్టర్లు అధికారులు బోధన్ డిపో మేనేజర్ విశ్వనాథ్ తో పాటు ఎంఎఫ్ వెంకటేశ్వర్లు, ఎస్టీఐ లక్ష్మణ్ లకు రాఖీ కట్టి పండుగ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోధన్ డిపో మేనేజర్ విశ్వనాథ్ మాట్లాడుతూ, అన్నా చెల్లెల అన్యోన్య బంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను బోధన్ డిపోలో మహిళా కండక్టర్లు, మహిళా అధికారుల సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. డిపో పరిధిలోని మహిళా కార్మికులు అధికారుల సంక్షేమానికి కట్టుబడి ఉంటారని డిపో మేనేజర్ విశ్వనాథ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ వెంకటేశ్వర్లు, ఎస్టీఐ లక్ష్మణ్, టైర్ ఎడిసి బిఎ రాణి, మహిళా కార్మికులు, అధికారులు ఉన్నారు.

## మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ



**రుద్రంగి ఆగస్టు 28(జనం సాక్షి)**ఉమ్మడి మానాల అడ్డా బోర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు.సర్పంచ్ మంజుల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కో-ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి హాజరై వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, నూతన భవన నిర్మాణంతో మహిళలకు మరింత సౌకర్యం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, మహిళా సంఘ సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### నకిలీ కరెన్సీ చలామణి చేస్తున్న

# అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు

దర్యాప్తులో భాగంగా నకిలీ కరెన్సీని మరింతగా చలామణి చేసేందుకు హైదరాబాద్‌కు వెళ్తున్న నిందితులను ధర్మారం టోల్ ప్లాజా సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో హైదరాబాద్‌లో నకిలీ కరెన్సీని సేకరించి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. నకిలీ నోట్లను సరఫరా చేస్తున్న వ్యక్తులతో పాటు ఈ నెట్‌వర్క్‌లో మరికొందరి పాత్రపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

అరెస్టయిన నిందితులు

రాహుల్ రావుసాహెబ్ అవాడ్ (23) – వ్యవసాయం, బాబుల్‌గావ్, పర్భణి జిల్లా, మహారాష్ట్ర.

ప్రతీక్ ధ్యానోబా డాల్వే – ఉమ్రి బాబుల్‌గావ్, పర్భణి జిల్లా, మహారాష్ట్ర.

భీమ్ శంకర్ రామ్‌రావ్ వైద్య – టాక్లీ దొబడే, పర్భణి జిల్లా, మహారాష్ట్ర.

స్వాధీనం చేసుకున్న వస్తువులు

రూ.500 విలువైన 182 నకిలీ నోట్లు

మొత్తం రూ.91,000 విలువైన నకిలీ కరెన్సీ

స్విఫ్ట్ డిజైర్ కారు (ఓఊ–38–ఎ–2837)

3 సెల్‌ఫోన్లు

నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య, పిట్లం ఎస్ఐ ఆంజనేయులు, పోలీసు సిబ్బంది శైలేష్, రాము, వెంకటేష్‌లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఎఖూ అభినందించినట్లు బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి తెలిపారు.

**ప్రజలకు పోలీసుల సూచన**

తక్కువ మొత్తంలో అసలు డబ్బులు ఇస్తే రెట్టింపు నకిలీ కరెన్సీ ఇస్తామని చెప్పే వ్యక్తులను నమ్మవద్దని పోలీసులు సూచించారు. నకిలీ కరెన్సీని కొనుగోలు చేయడం, కలిగి ఉండడం లేదా చలామణి చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని తెలిపారు. నకిలీ నోట్ల చలామణికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.



## అన్నా చెల్లెల బంధం అనేది నిన్న మొన్నటిది కాదు, ఇది యుగాల నాటిది

**ముస్తాబాద్ ఆగస్టు 28 జనంసాక్షి**

ద్రౌపది – శ్రీకృష్ణుడు మహాభారతంలో ద్రౌపది తన చీర కొంగు చించి కృష్ణుడి చేతికి కట్టినప్పుడు, కృష్ణుడు "అక్కా, నీకు ఎప్పుడు కష్టం వచ్చినా నేను ఉంటాను అని మాట ఇచ్చాడు. అదే రాఖీ పండుగకు మొదలు అంటారు. యముడు – యమున: యమున తన అన్న అయిన యముడిని ప్రతి ఏడాది రాఖీ కట్టి, తన ఇంటికి భోజనానికి పిలిచేది. అప్పటి నుంచి అన్న తన చెల్లెలిని కాపాడాలని ఆచారం వచ్చింది. హుమాయున్ – కర్ణావతి: చరిత్రలో రాణి కర్ణావతి తన రాజ్యాన్ని కాపాడమని మొఘల్ చక్రవర్తి హుమాయున్‌కు రాఖీ పంపిందట. మతం వేరైనా, అన్నగా వచ్చి కాపాడాడు.

అసలు అర్థం ఏంటిరాఖీ అంటే దారం కాదు

అన్నా, నువ్వు ఉన్నంత వరకు నాకు భయం లేదు అని చెల్లి చెప్పడం,చెల్లీ, నీ కంట్లో నీరు వస్తే నా గుండె తడిసిపోతుంది అని అన్న ఇచ్చే మాట. ఈ బంధానికి అక్క చెల్లెలు అన్నదమ్ముల అనుబంధం రక్షాబంధన్

## రాఖీ వేడుకల్లో ఆత్మీయంగా పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28: (జనం సాక్షి)**



రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు శ్రీ ఏలే మల్లికార్జున్ హైదరాబాద్‌లోని తన నివాసంలో అక్కాచెల్లెళ్లతో కలిసి రాఖీ పౌర్ణమి వేడుకలను ఆత్మీయంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్లు ఆయనకు రాఖీలు కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు. రాఖీ కట్టించుకున్న అనంతరం ఏలే మల్లికార్జున్ అక్కాచెల్లెళ్ల ఆశీర్వాదాలను స్వీకరించారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతలు మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, ప్రేమానురాగాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. రక్షాబంధన్ పండుగ కుటుంబ బంధాలు, ఆప్యాయతలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ వేడుకలు

### మాజీ మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో సందడి

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 28, ( జనం సాక్షి)**



అన్నాచెల్లెళ్ల పవిత్ర అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గంగుల కుటుంబ సభ్యులు ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ సోదరీమణులు పుష్పలత, స్వర్ణలత, అరుణలతలు తమ సోదరులైన గంగుల కమలాకర్, వెంకన్న, సుధాకర్‌లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. సోదరుల ఆయురారోగ్యాలు, క్షేమాన్ని ఆకాంక్షిస్తూ రక్షాసూత్రం కట్టారు. తాము ఎక్కడ ఉన్నప్పటికీ రాఖీ పౌర్ణమి రోజున కుటుంబ సభ్యులంతా కలుసుకొని రాఖీ కట్టడం తమ కుటుంబంలో ఆనవాయితీగా వస్తోందని సోదరీమణులు తెలిపారు. కుటుంబంలోని చిన్నారులు కూడా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గంగుల కమలాకర్ కుమారుడితో పాటు సుధాకర్, వెంకన్న, గంగుల ప్రభాకర్ కుమారులకు వారి సోదరీమణులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులంతా ఒకేచోట చేరి రాఖీ వేడుకలు జరుపుకోవడంతో గంగుల నివాసంలో పండుగ సందడి నెలకొంది.



## ఆర్టీసీ ప్రయాణికులకు తిప్పలు

**ముస్తాబాద్ ఆగస్టు 28 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణములో ప్రయాణికులకు కూర్చున్న దానికి కుర్చీలు లేక నేలపై కూకుండే అవస్థలు పడుతున్న ప్రయాణికులు , కనీసం తాగడానికి మంచి నీళు కూడా లేవు పరిశుభ్రత పాటించడం లేదు. టాయిలెట్ బాత్రూం లేవు. ఆర్టీసీ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ప్రయాణికులు అంటున్నారు వెంటనే జిల్లా ఆర్టిసి అధికారులు వెంటనే వసతులు ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆర్టీసీ బస్టాండ్ లో కుర్చీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



## 8 అంశాలపై సమాచారం ఇవ్వాలని ఆర్టిఐ దరఖాస్తు

**మల్యాల ఆగస్టు 28 (జనంసాక్షి)**

సమాచార హక్కు చట్టం-2005 కింద 2023-24 నుండి జూలై 2026 వరకు మల్యాల మేజర్ గ్రామ పంచాయతీకి సంబంధించిన పంచాయతీకి వచ్చిన కేంద్ర,రాష్ట్ర గ్రాంట్లు,చేసిన అభివృద్ధి పనుల వివరాలు వాటి ఎస్టిమేట్,వర్క్ ఆర్డర్లు, బిల్లులు,ఇంటి పన్నులు, ఇంటి పర్మిషన్,పేరు మార్పు,గ్రామసభ తీర్మానాలు తదితర 8 అంశాలపై సమాచారం ఇవ్వాలని మండలానికి చెందిన అల్లావుద్దీన్ ఎంపీడీవో స్వాతికి గురువారం ఆర్టీఐ దరఖాస్తు అందజేశారు.

## రాఖీ రద్దీని పర్యవేక్షించిన ఆర్టీసీ ఆర్ఎం బి. రాజు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 28, ( జనం సాక్షి)**



రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని కరీంనగర్ బస్‌స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు శుక్రవారం పర్యవేక్షించారు. డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్. భూపతిరెడ్డితో కలిసి బస్‌స్టేషన్‌లో అన్ని రూట్లలో ప్రయాణికుల రద్దీ, బస్సుల అందుబాటును పరిశీలించారు. ఈ సందర్భంగా కరీంనగర్-1, కరీంనగర్-2 డిపోలను సందర్శించిన ఆర్ఎం.. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా డిపోలోని అన్ని బస్సులను నడపాలని డిపో మేనేజర్లు ఐ. విజయమాధురి, ఎం. శ్రీనివాస్‌లకు సూచించారు. బస్‌స్టేషన్‌లో ట్రాఫిక్ క్లియరెన్స్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆయన వెంట కరీంనగర్ జోన్ సెక్యూరిటీ అధికారి టి. భాగ్రావు ఉన్నారు. ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు విధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బందిని ఆర్ఎం ప్రత్యేకంగా అభినందించారు. వారికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రయాణికులకు కూడా రాఖీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి సంస్థను ఆదరించాలని కోరారు.

## రుద్రంగి మండలంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**రుద్రంగి, ఆగస్టు 28 జనంసాక్షి**



అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ పండుగ రుద్రంగి మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరిగింది. శ్రావణ పౌర్ణమి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రమైన రుద్రంగిలో ఉదయం నుండే పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువతులు కొత్త వస్త్రాలు ధరించి సోదరులకు రాఖీ కట్టి, నుదుటన తిలకం దిద్ది, మిఠాయిలు తినిపించారు. సోదరులు తమ సోదరీమణులకు జీవితాంతం అండగా ఉంటామని మాట ఇస్తూ కానుకలు అందజేశారు. రుద్రంగి పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బంది, స్థానిక పాఠశాల విద్యార్థినులు పోలీసు అధికారులకు, సిబ్బందికి రాఖీలు కట్టి కృతజ్ఞతలు తెలిపారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన సోదరులు వీడియో కాల్ ద్వారా రాఖీ వేడుకల్లో పాల్గొన్నారు. మార్కెట్లలో గత రెండు రోజులుగా రాఖీలు, మిఠాయిల దుకాణాలు కిటకిటలాడాయి. రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల ప్రజలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## బ్రెయిన్ స్ట్రోక్ కు గురైన బీజేపీ నాయకున్ని పరామర్శించిన సునీల్ రావు

**కరీంనగర్ అర్బన్ ఆగస్టు 28 (జనంసాక్షి) :**

గురువారం రోజు బ్రెయిన్ స్ట్రోక్ కు గురై నగరంలోని అపోలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స (సర్జరీ) చేయించుకొని చికిత్స పొందుతున్న బిజెపి నాయకుడు, భగత్ నగర్ కు చెందిన మోతే మహేందర్‌ను బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు పరామర్శించారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహేందర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, అనంతరం మహేందర్ కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. మహేందర్ త్వరగా కోలుకుని, మళ్లీ యథావిధిగా తన కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేలా ఆ భగవంతుడు ఆయనకు ఆరోగ్యాన్ని, ధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు.



# మైదానంలో గంట.. ఆరోగ్యం మీ వెంట

## - 'ఏక్ గంట్ ఖేల్ కే మైదాన్ మే' అంటూ సందేశం



**సుల్తానాబాద్,ఆగస్టు 28(జనంసాక్షి) :**
జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ ఖేల్ ఇండియా సెంటర్‌లో శుక్రవారం వివిధ క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.తొలిరోజు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం క్రీడాకారులు, విద్యార్థులకు వివిధ క్రీడలు, వ్యాయామాలపై అవగాహన కల్పించారు. 'ఏక్ గంట్ ఖేల్ కే మైదాన్ మే' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ రోజూ కనీసం గంటసేపు మైదానంలో క్రీడలు, వ్యాయామానికి కేటాయించాలని సందేశమిచ్చారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత మాట్లాడుతూ.. ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆరోగ్యంగా ఉండేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అవసరమన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిరోజూ ఒక గంట మైదానంలో గడపాలని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.
క్రీడలు కేవలం పోటీలకు మాత్రమే పరిమితం కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగం కావాలని నిర్వాహకులు సూచించారు. మైదానంలో ప్రతిరోజూ కొంత సమయం గడపడం ద్వారా శారీరక చురుకుదనం పెరుగుతుందని, ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చని తెలిపారు.
– క్రీడాకారులకు అరటి పండ్ల పంపిణీ : జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులకు సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అరటిపండ్లు పంపిణీ చేశారు. క్రీడాకారులు ఉత్సాహంగా వివిధ క్రీడా, వ్యాయామ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఏ. సురేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్,కార్యదర్శి అమీరిశెట్టి తిరుపతి, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ అంతటి శంకరయ్య, కోచ్ గెల్లు మధుకర్,ఫిజికల్ డైరెక్టర్లు టి.ప్రణయ్, కె. వెంకటేష్,రాకేష్, అజ్జు, ఎల్లరాజు,సాధుల సుగుణాకర్, ఆయుబ్,తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

## సోదరీమణులకు కానుకలు అందజేసిన ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 28 (జనంసాక్షి) :**
శుక్రవారం రాఖీ పండుగను పురస్కరించుకుని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం కి కరీంనగర్ లోని క్యాంపు కార్యాలయంలో చొప్పదండి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలువురు మహిళా కాంగ్రెస్ సోదరీమణులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాఖీ కట్టిన సోదరీమణులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక కానుకలు అందజేసి, ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదరీమణుల రక్షణ, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మహిళా సాధికారతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# రాజన్న క్షేత్రంలో యజుర్వేద ఉపాకర్మ

## భక్తిశ్రద్ధలతో నూతన యజ్ఞోపవీత ధారణ

**వేములవాడ(జనంసాక్షి):**
వేములవాడలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ పౌర్ణమి, గాయత్రీ జయంతిని పురస్కరించుకుని యజుర్వేద ఉపాకర్మ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. క్షేత్ర పరిధిలోని భీమేశ్వరాలయం వద్ద గల గాయత్రీ మండపంలో ఆలయ అనువంశిక అర్చకులందరూ ఒకేచోట చేరి శాస్త్రోక్తంగా ప్రాయశ్చిత్త పూజలు చేసి, నూతన యజ్ఞోపవీత ధారణ మహోత్సవాన్ని పూర్తి చేశారు. ఆలయం ఆవిర్భవించిన నాటి నుంచి అనువంశిక అర్చకులంతా ఏకతాటిపైకి వచ్చి సామూహికంగా ఉత్సర్జన ఉపాకర్మ క్రతువులను నిర్వహించుకోవడం ఇక్కడి ఆనవాయితీగా వస్తోంది. రక్షాబంధన్ పర్వదినంతో పాటు వేదోక్త ఉపాకర్మ మహోత్సవం ఒకే రోజు కలిసిరావడం ఎంతో విశేషమని పండితులు తెలిపారు. స్వామివారి కృపాకటాక్షాలతో ఆనువంశిక అర్చక కుటుంబాలకు సంబంధించిన బ్రాహ్మణ బృందమంతా ఏకమై ఈ పురాతన సంప్రదాయాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నామని, శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు భక్తులందరికీ ఎల్లవేళలా కలగాలని ఆకాంక్షిస్తున్నామని అర్చకులు శ్రీ నమిలకొండ రాజేశ్వర శర్మ పేర్కొన్నారు.

# ధర్మారం ఎస్ ఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంబడి శ్రీకాంత్




పెద్దపల్లి,ఆగస్టు 28(జనంసాక్షి) :
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి సబ్ డివిజన్ ధర్మారం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంబడి శ్రీకాంత్.2020 లో పోలీస్ శాఖలో ఎస్ ఐ గా ఉద్యోగం పొంది రామగుండం కమిషనరేట్ లోనీ తిర్యాని, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించి ఉన్నతాధికారుల చేత ప్రశంస పత్రాలు పొందారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన తాను ఉద్యోగమే లక్ష్యంగా రాత్రి పగలు, కష్టపడి ఉద్యోగం సంపాదించారని తెలిపారు. సాధారణ బదిలీలో భాగంగా ధర్మారం బదిలీ అయ్యానని తెలిపారు.ప్రజలు ఏ సమస్య అయినా నేరుగా వచ్చి దరఖాస్తు ఇస్తే సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు.

# కన్నీటి పర్యంతం అవుతున్న రక్షాబంధన్ అన్న చెల్లెల అనుబంధం

**రెండు చేతులు లేకున్నా రాఖీ కట్టి స్వీట్ నోట్లో పెట్టే అరుదైన వీడియో వైరల్**

**అనుబంధాన్ని చాటి చెప్పే వీడియో వైరల్ తో ప్రజల మనస్సు చెరిపి వేసింది**



**సుల్తానాబాద్,ఆగస్టు 28(జనంసాక్షి) :**
రక్షాబంధన్ పండుగ పురస్కరించుకొని వివిధ మాధ్యమాలలో వీడియో వైరల్ అవుతున్న అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధం పలువురిని కంటతడి పెట్టించింది. తెలంగాణ రాష్ట్రంలో రక్షాబంధన్ కు ప్రత్యేక సంస్కృతి సాంప్రదాయం ఉంది. ఎక్కడ ఉన్న కచ్చితంగా అన్న తమ్ములను కలుసుకోవడం రాకి కట్టడం ప్రాముఖ్యత సంచరించుకుంటుంది.అన్ని అవయవాలు బాగుగా ఉన్నా కూడా రాఖి కట్టలేని సంఘటనలు ఎన్నో చూస్తున్నా కానీ, రెండు చేతులు కోల్పోయి తన అన్నకు రాఖీ కట్టడానికి ఆ చిన్నారి చేస్తున్న సాహస కృత్యాలను వీడియో రూపంలో చూస్తే నిజంగానే కంటతడి పెట్టక తప్పదు. రెండు చేతులు కోల్పోయిన రెండు కాళ్లతో అన్నకు బొట్టు పెట్టి లడ్డు తినిపించి రెండు కాళ్లతో చేతికి రాఖి కట్టడం చూస్తుంటే గుండె ధైర్యం చాలడం లేదనడంలో అతిశయోక్తి లేదు.నేటి సమాజం లో అన్న చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి పండుగ.అలాంటి పండుగ అందరూ సంతోషాలతో జరుపుకొని వెళ్లడం పరిపాటి.

# 35 కేజీల బియ్యం 4,000,ల నగదు క్యాడర్,దివ్యాంగుల పాఠశాలకు వితరణ

**సుల్తానాబాద్,ఆగస్టు 28(జనంసాక్షి):**
పట్టణంలోని క్యాడర్ దివ్యాంగుల పాఠశాలకు 35 కేజీల బియ్యంతో పాటు 4000 నగదు రూపాయలను మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన పాస్టర్ బొందుగుల డానియల్ ప్రతీ క్ష అందజేశారు.ఈ సందర్భంగా పాస్టర్ ధానియల్ ప్రతీ క్ష మాట్లాడుతూ, క్యాడర్ దివ్యాంగుల పాఠశాలకు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆర్థిక సహాయం అందజేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు.రానున్న రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బొందుగుల డానియల్ ప్రతీక్ష తోపాటు క్యాడర్ దివ్యాంగుల పాఠశాల సిబ్బంది దివ్యాంగులు పాల్గొన్నారు.



# హియరింగ్ నోటీసుల విషయమై ఆందోళన చెందవద్దు

◆ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్

◆నిర్దేశించిన సమయానికి హాజరై ధృవీకరణ పత్రాలు అందజేయాలి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 జనం సాక్షి :**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) లో భాగంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ను అనుసరిస్తూ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో హియరింగ్ నోటీసులు జారీ చేస్తున్నామని నగర పాలక సంస్థ కమిషనర్, అర్బన్ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి (ఈ.ఆర్.ఓ) దిలీప్ కుమార్ తెలిపారు. ఈ నోటీసుల విషయమై ఓటర్లు అనవసర ఆందోళనకు గురి కాకూడదని ఆయన సూచించారు. 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని వారికి, అదేవిధంగా పేరు, వయస్సు వంటి అంశాలలో వ్యత్యాసం ఉన్న వారికి హియరింగ్ కోసం నోటీసులు జారీ చేస్తున్నామని అన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో బీ.ఎల్.ఓ లు ఇంటింటికి తిరుగుతూ హియరింగ్ అవసరం అయిన వారికి నోటీసులు అందించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. నోటీసులు వచ్చిన వారు అందులో సూచించిన మేరకు నిర్ణీత సమయానికి, నిర్దేశిత వేదిక వద్దకు హాజరై ధృవీకరణ పత్రాలు అందజేయాలని కమిషనర్ కోరారు. ముసాయిదా ఓటరు జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 16 వరకు తెలియజేయవచ్చని సూచించారు. అలాగే, హియరింగ్ నోటీసుల పరిష్కారం ప్రక్రియ కూడా అక్టోబరు 15వరకు కొనసాగుతుందని వివరించారు. హియరింగ్ నోటీసుల విషయమై ఓటర్లు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, నోటీసులో సూచించబడిన సమయానికి హాజరై తగు ఆధారాలను నిర్ధారించే ధృవీకరణ పత్రాలు సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హత కలిగిన వారి పేర్లను ఓటరు జాబితాలో కొనసాగించడం జరుగుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ స్పష్టం చేశారు.



## పెద్ద కొడప్గల్ లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**పెద్ద కొడప్గల్ ఆగస్టు 28 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల వ్యాప్తంగా శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోదరీమణులు సోదరులకు సాంప్రదాయం ప్రకారం రాఖీ కట్టి ఆశీర్వదించారు. “నువ్వు నాకు రక్ష.. నేను నీకు రక్షా..” అంటూ రాఖీ కట్టారు. పెళ్లైన ఆడ కూతుర్లు సోదరులకు రాఖీ కట్టడానికి పుట్టింటికి రావడంతో కుటుంబంలో ఆనందాలు వెల్లివిరిశాయి.

## దిగ్విజయంగా 44 వ కొండగట్టు గిరి ప్రదక్షణ

**మల్యాల ఆగస్టు 28 (జనంసాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రంలో శ్రావణ పౌర్ణమి శుక్రవారం శ్రీ కొండగట్టు గిరి ప్రదక్షణ చిలుకూరి బాలాజీ శివాలయ అర్చకులు రామదాస్ సురేశ్ ఆత్మారాం ఆధ్వర్యంలో జైశ్రీరామ్ జై హనుమాన్ జై రామ జయ రామ జయజయ రామ అంటూ భక్తి పారవశ్యంతో దిగ్విజయంగా మురిసింది.గిరి ప్రదక్షణలో వేలాది భక్తులు పాల్గొన్నారు. నియమనిష్టలతో గిరి ప్రదక్షిణ చేసి స్వామివారిని దర్శించుకుంటే కష్టాలు,గ్రహదోషాలు తొలగిపోయి, ధైర్యసాహసాలు మరియు మానసిక ప్రశాంతత లభిస్తుందని భక్తుల బలమైన నమ్మకం.



## మండలంలో కోలాహలంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**మల్యాల ఆగస్టు 28 (జనం సాక్షి)**
మల్యాల మండలంలో శ్రావణ మాసంలో వచ్చే పూర్ణిమ (పౌర్ణమి) జంధ్యాల పౌర్ణిమ రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి,సోదర సోదరీమణుల మధ్య ఉన్న పవిత్రమైన ప్రేమ, ఆప్యాయత మరియు రక్షణకు ప్రతీకగా జరుపుకునే గొప్ప భారతీయ పండుగ సందర్భంగా కోలాహలంగా మారింది బస్టాండు,రాఖీల దుకాణాలు,మిఠాయి షాపులు రద్దీగా మారాయి.స్థానిక మార్కండేయ జంధ్యాల పౌర్ణిమ పాత జంధ్యాన్ని తీసేసి,కొత్త జంధ్యాన్ని (యజ్ఞోపవీతం) ధరించారు.

## విధుల్లోకి తిరిగి చేరిన మండల ఎమ్మార్వో రమేష్ గౌడ్

**కథలాపూర్, ఆగస్టు 28 (జనంసాక్షి)**



కథలాపూర్ మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) రమేష్ గౌడ్ ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన లో గాయపడడంతో కొన్ని రోజుల పాటు విధులకు దూరంగా ఉన్నారు. చికిత్స అనంతరం శుక్రవారం ఆయన తిరిగి విధుల్లో హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

## అక్క చేతిరాఖీ తమ్ముడికి రక్షణ కవచం

- అక్కప్రేమ తమ్ముడికి జీవితాంతం అండ

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**పెద్దపల్లి,ఆగస్టు 28(జనంసాక్షి) :**
తోబుట్టువుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ గురించిన ప్రస్తావన మన పురాణేతిహాసాల్లో కూడా ఉంది.అన్నా చెల్లెల ఆత్మీయరాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి. హేమా ఆత్మీతకు నిదర్శనం. వ్యాస మహర్షి రచించిన మహాభారతం ప్రకారం శిశు పాలుని శిక్షించే క్రమంలో శ్రీకృష్ణుడు తన సుదర్శన చక్రాన్ని ప్రయోగిస్తాడు. ఈ క్రమంలో శ్రీకృష్ణుని చూపుడు వేలుకు గాయమై రక్తం ధారగా కారుతుంది. అది చూసిన ద్రౌపది వెంటనే తాను ధరించిన పట్టు చీర కొంగును చింపి కృష్ణుని గాయానికి కట్టు కడుతుంది. ద్రౌపది అభిమానంతో చేసిన ఈ పనికి శ్రీకృష్ణుడు తాను ఎల్లవేళలా ద్రౌపదికి అండగా ఉంటానని మాట ఇస్తాడు. ఇచ్చిన మాట ప్రకారం ద్రౌపది ఇచ్చిన చిన్న చీర ముక్క ప్రతిఫలంగా నిండు సభలో ద్రౌపది వస్త్రాపహరణం జరుగుతున్న సమయంలో ఆమెకు అనేక చీరలు ఇచ్చి ఆమె అభిమానాన్ని కాపాడుతాడు. ఆనాటి నుంచి అన్నా చెల్లెళ్ల అనురాగానికి ప్రతీకగా నిలిచేది రాఖీ పండుగ.చేతికి నూలు వస్త్రం కానీ దారం కానీ రక్షగా కట్టడం సంప్రదాయంగా మారింది. జిల్లా వ్యాప్తంగా రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్న ప్రజలు.



## వీణవంక లో రక్త సంబంధాలకు ఆత్మీయతకు ప్రతీక రక్షాబంధన్

**వీణవంక ఆగస్టు 28 (జనంసాక్షి)**
వీణవంక రాఖి బంధం రక్త సంబంధాలకు అతీతంగా, అన్నాచెల్లెల ఆత్మీయత,అక్క తమ్ముళ్ల ఆత్మీయతలో గుర్తుగా రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వీణవంక మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని పుట్టింటిలో అక్క,చెల్లెల్లు పెద్ద ఎత్తున సంతోష సంబరాలతో రాఖీలను కొనుగోలు చేసి,పుట్టింటికి బయలుదేరారు అన్న,తమ్ముళ్లకు రాఖీలు కడుతూ,స్వీట్లు తినిపించారు. అనంతరం అన్నదమ్ములు అక్క చెల్లెల ఆశీర్వాదం తీసుకున్నారు. అన్నదమ్ములు రాఖీ కట్టినందుకు కానుకగా అక్కాచెల్లెళ్లకు చీరసారె పెట్టి సాగనంపారు.అనంతరం అక్క చెల్లెలు మాట్లాడుతూ.. సంవత్సరానికి ఒకసారి రాఖీ పౌర్ణమి వేళ తల్లి గారి ఇంటికి రావడం సంతోషంగా ఉందని, అన్నదమ్ముల,అక్క చెల్లెల అనుబంధానికి రక్షాబంధనం గుర్తు అని సంతోషంగా ఉంది అన్నారు.

## అన్నా చెల్లెలుకు ప్రతీక రక్షాబంధన్ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (జనంసాక్షి)**
రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఆయన సోదరి లీల,ఆలయ ఈవో రమాదేవి విప్ స్వగృహంలో రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్నారు.రక్షాబంధన్ సందర్భంగా సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధికి,భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుందన్నారు.

